వర సుదర్శనుఁడవై వలనొప్పుచున్నావా!
చంచలాత్మల విసర్జించినావా!
తే. యోగ నిమ్నని విరహిలోక భూరి తాప
దారుణ దవానలంబైనఁ దావినావా!
యల మరుత్తుల సార్వభౌమత్వ మందు
మందమారుత! యెలమి నీ కందవచ్చునను. 78

ఆ. గంధమహీధరపతి దిక్కుఁ గన్గొ నంచు
మలయుఁ దగదంచన్న! మఱుమపై మలయపవన!
రెంపుమఁగుదువే! గదపఁజి సత్య మిట్టిదాని
నెఱచె నలరారు జెగిబిఁక శిరవాణి! 79

వ. అని కేళికాసౌధబాలాంతరాళ సంచరచ్చంద్ర చంద్రికాడంబ-
రంబునం బరవశత్వంబు నొంది యుప్పైరు వొంది యొరా మంద
గమన మనోవాంఛ రాజునకు విన్నవింపవలయునని మదన-
మోహినీ భామునకుఁ దత్వ్రత్తాంతం బంతయు నెఱింగించి
మఱియు నిట్లనియె. 80.

కం. చెన్నలరఁగ నింతింతని
పన్నగపతి కెన్నరాని బహువిరహ మను
త్పన్నంబగు నొందిమది
వెన్నెల కిట్లామ్నలూపఁగ వెలఁది చెలంగెనే. 81

సీ. అతను సర్దమునమం బనఁగఁ జెల్లదు కాని
యుండు బింబము సామ్య మొప్పఁ దగును
పోఁకబోదింయుఁగాడు పోల్పఁ జెల్లదు గాని
లలిత శంఖము జోడు తలఁపఁ దగును
చికిత సంపఁగ సాటి సేయఁ జెల్లదు గానీ
సుప్పుఁబుప్పతరంబు సూడుఁ బఁ దగును
గొనబు దీవెలప్రతి గాన్పఁ జెల్లదు గానీ
తమ్మి తూఁడుల పోటి తరువఁ దగును

ఆ. నాఁగవిలసిల్లు నప్పుడా నతినముఖికి
గలిత సురుచిర ముఖబింబ కరిరసిమ
చరన్ననాసా పుటంబులు బాహువులును
బహుళ విరహాగ్ని సంతాపపొందిమమున. 82

కం. నిందారు మోహరసమున
ఖండేందు కపోల గాత్ర కనకంబు ఋరంయనె
వెంటింయుఁ యున్న దిప్పుడు
వెంటియు నీవతాలా! వరవివేకనిధానా! 83.

ఆ. అవిన విని మందహాస ముఖాబ్జ మలర
శౌరి కృపచెలఁ దనయు వాంఛలు ఫలించు
నను భామామంత పలికి యుంచబల కరకు.
మదన మోహిని మన్నించి మనుడఁ బనిచె. 84

కం. వేడుకఁ జని యొరాసభయు-
చ్చైడియు మహితాడు మొదిపి చిత్తములరనొ
త్రీరావతి! నీకొఱక
నీతడేను చింత వలవ దింకను వొంతనె. 85

సీ. శ్రమారాఘు రధను మెంగలు జంతాంకలు బారా
తాకాబ్బు వజ్రంపు ఠ తవిరెంయు నెఁగ
కటకిక చిఁకటి మహాకుఁ గబళింపఁగా నెత్తు

వైరావతంబు పాంస్త్రిగ్ర మనఁగ
రుచులు చల్లుచు ననజాక్షుని శిరంబునఁ బాల్పు
శిఖైన ముక్తా కిరీట మనఁగ
చక్రవాకములపై శోభరాంకుం ఠేంయు
నవమైన పుష్ప బాణాబనఁగ

తే. దవ్వి పూఁదేనె తేఁటి మొత్తములు చాచి
నిగనిగని గొప్ప తొగలవన్నెలు ప్రకట
మింట వెన్నెల తీవ కొఱ వెన్నెలులు తెకట
వెలఁగె సుదతాంత్రి మినఁదట వెనఁబుకట. 86.

మ. జలజాతాతి తెలంగెఁ బక్షివద్ది కాశ్యై లాసకంఠంబు నన్నే
దళమై గర్జిత దాత్రు చూచి తతి పాత్రత్వ కాంగంధానిలం
బుల వీతెంచె కులాయములతో వెడలె సంభావనా మార్గంబునం
జెలఁగెం బక్షుల హాఁ హాఁ దూఁదెం జెం గల్పంబుం గల్పబునే. 87

సీ. పొడుపు గుబ్బలి నుండి పొడవుగా నిగిడిన
లలిత సంజీవని లతలు నాఁగ
భాస్కర పద్మిని పరిణయోత్సవ వేళ
నడిపించు కురుజు బాణములనాఁగ
మందేహదైతేయు సందెహ మేమిటి
దుందెలి పోటెడు వాఁడి తూఁపులనఁగ

పా॥ (మందేహదైతేయు సందెహ మాయుత దూరి
పోటెడి వెండి మూపాపము నఁగ)

బలభేది కొలువు లోపల వేత్రధరు లెత్తు
తళుకు బంగారు బెత్తము లనఁగ

తే. దివ తారాళి ఛత్ర చామరావళులు
తుండములఁ దెలఁబల్లు పెందూళికలు
లనఁగఁ దనరారి క్రమముగ నరుణ కిరణ
జాలభాసుర లాకశ భాగమును నను. 88

ఉ. సంకదాలంకి చంద్రుఁ తను జాబిల పొల్లమునైచి పూర్వది
క్పంకజగంధి పౌరుణికి తైవి వసంతము చూపనెత్తున
కుంకుమ గంధసార రస సంభృత చర్మవిశేష భస్త్రినాఁ
బంకజ బాంధవుం డలరుఁ బ్రాగ్గిరి కూట శిఖాతటంబునన్. 89.

కం. అని విని జనమేజయుఁడు
ఒనర్చన శౌనకుని పిలిపించి మార్గములరఁగ నటుమీఁద
దను భానుజ విధమేమి
అతెన్నని ఖరుణా వసధి! తెలుపవే వాసనుతునే. 90.

మ. జనిత ఖ్యాతి విలాస నిర్జిత సుధా చంద్రాదులు! చంద్రాదుల లో
చన కౌరవ ఘనకుత స్ఫురద్గుంధు రమా సంధానా! సంధాన బా
జన విభ్రాజిత ధర్మ సద్గుణ మణీ సంతానా! సంతానధా
మనిధి ప్రోద్ధవ దానవైభవ కళా మాధుర్య! మాధుర్యధీ! 91

కం. శ్రీ భారత రఘువీర క-
థా భాగవతాది సంతతశ్రవణ మనీ
షా భరణ రత్న సాంద్రవి
భా భాసిత చక్రవాళ పరివృఢ (సుధా!) శుభా! 92

"పంచచామరము"

ధీర వరధీశ గుణధీర సవిశేషా!
ధార శత ధార సముదార యశదంభా!
క్షీర కరుణారస గభీర బలహేలా!
భూరమణ చంద్ర పర భూప జంతు సాంద్రా! 93.

గద్యము:

ఇది శ్రీ రామచంద్ర సాంద్ర కృపారస పరిపాకలబ్ధ కవితామాధురీ ధురీణ శ్రీవత్సగోత్ర పవిత్ర కెంటూరి చినరంగనాయకామాత్య పుత్ర సౌజన్య విధేయ రంగరాజ నామధేయ ప్రణీతంబైన భానుమతీపరిణయం బను (శృంగార) మహాప్రబంధంబునందుఁ ద్వితీయాశ్వాసము.

"భానుమతీ పరిణయము"

"నాలుగవ యాశ్వాసము"

కం. శ్రీ కాంత చరణ సేవక!
భూకాంత స్తుత! దిగంతఃప్రాజిత జంతుల
శ్రీకర కరుణా రత్నాలవాలా!
రాకేందుముఖీ రతీంద్ర! రాజనరేంద్రా! 1

వ. అవధరింపుము నరేంద్ర చంద్రునకు మునీంద్ర చంద్రుం డిట్లనియె. 2

కం. అంతట భానుజ కుమారి
కాంతుఁడు పురుషు మజ్జనాదికము దీర్చుచు సు
స్వాంతుండై భానుమతీ
కాంతా కల్యాణ కరణ కౌతుకమతియై. 3.

సీ. ధనవంతుండగు ధర్మసూతికి యుదారపుత్ర రత్నంబు గా
భవ జాంబూనద తేఖ పంపుచును నేపాళ క్ష్మానాథ పాం-
డ్య నరాధీశ్వర సింధుదేశపతి కర్ణాటేంద్ర గాంధార మా
లవ సౌరేయాంచు గంధరేశులను బిల్వం బంపె ధీమంతులన్. 4

ఉ. అంతటఁ బూర్ణహర్ష సముదగ్ర వినిర్మల మానసాబ్జుఁడై
కుంతిసుతుండనేకవిధ కౌశల శోభిత తలవీజ సా-

మంత పురస్సరంబుగ సమంచితరీతుల నంపఁ బౌరుల
త్యంత పురప్రసాధన విధాన మొనర్పఁగఁ బూని రెల్లెడన్. 5

సీ. కాంచనమయకేతు కనకాంబరము లైన
వివిధవర్ణముల మెఱుఁగులు పర్వ
బహుగంధ పరిపక్వ ఫలరాజితము లైన
లలితరంభాస్తంభములు ఘటించి
గరుడోపలచ్ఛటా ఖచితరూపము లైన
మకరతోరణ పరంపరల మర్చి
చమరవ్యజనజాల సంఘట్టితము లైన
నవరత్న పటవితానములు దీర్చి

గీ. విపుల హరినీల నీలమంటపము లందు
తల పళాస్త్రిక రంగవల్లికలు గూర్చి
తళుకుఁ బటికంపు మెఱుఁగు గోడల విచిత్ర
పట్టమంచములు వేసిరా పౌరజనులు. 6

చం. సలలిత గంధసార తరుజాలముతో నెసయించి చక్కఁగా
నిలిపి యనంటి మ్రాఁకులు మహోన్నత వీథులలోనఁ బ్రాలకికే
వలపులు గుల్కు భూరి హిమవారి కదంబము చల్లి రెల్లెడన్
జలువద లక్ష్మ చెంగలువ చప్పరముల్ ఘటియించి రెంతయున్. 7

సీ. బహుపద్మరాగ కుంభప్రభాడంబర
కౌస్తుభ పటధ్వజ గౌరవములు

కనకజాలతర సద్గంధ బంధుర ధూప
జనిత మిథ్యా నీల జలధరములు
ఘనకేతు ఘంటికా కల్పన ప్రతిగజ
భ్రాంతి విక్షేప కైరావతములు
నటిత మర్దల జాల ధిమిధిమి ధ్వని నర్త
భవదున్మదోద్భట వారణములు

గీ. ధవళకర బింబ సమ ధగద్ధగిత వజ్ర
ఫలక నిర్మిత నిర్మల ప్రాంగణములు
నగుచు సొంపొల్లు సౌధ శతాధికములు
విడుదులకు నేర్పఱిచి విభవములర 8

చం. సలలిత కాంచనధ్వజ విశాలపట ప్రతిభా భరంబుతో
నలరు నికుంజ తండముల నప్పురరాజము చూడ నొప్పు ని
ర్మల నవరత్న వైభవ సమగ్ర విమాన విశేష సంపదల్
చెలువలరంగ నున్న యమలజిష్ణుపురంబుఁ గరంబు నవ్వుచున్. 9

వ. తదనంతరంబ. 10

ఉ. కమ్మలు గాంచుఁ బాయి యెమ్ముసఁ గన్మతిమంతులు నందనందనుల్
నెమ్మను నట్టి చందమున నిల్వనె కైకొని సంతసిల్లుచుం
దమ్ములు గుంతి దేవి పదిని ద్రౌపద్మని మిత్ర హితైక బంధుజా
లమ్ములఁ జేరఁ బిల్చుకొని లాలిత తలల తెగి విప్పుచున్. 11

సీ. శ్రీమన్మహాగుణస్తోమాభిరాముఁడై
 తేజరిల్లెడు ధర్మరాజునకును
దనమఱంది గిరీంద్రధరుఁడు దండంబుగా
 నించి చేయుంగల విన్నపంబు
సహదేవునకు భానుజా కన్యకామణిఁ
 జెలువంబుగాఁ బెండ్లిసేయువలయు
వైశాఖపూర్ణిమా వాసరంబున రాత్రి
 ఘనలగ్న మైందవ ఘడియ మీఁద
గీ. నటుగనుక సర్వసన్నాహ మమర రమ్ము
 పెండ్లికొడుకును నకులుని భీమసేనుఁ
 గుంతిఁ బాంచాలిఁ బరమాప్త సంతతులను
 వెంట నిడుకొని నీవతివేగమునను. 12

చం. అని శుభలేఖ మాటికిఁ బ్రియంబు లరారుచు నుండ నందఱున్
వినవిశదంబుగాఁ జదివి వేడుకమీఱఁగ భీష్మునిన్ సుయో
ధనుని ధనుర్ధరుం జిలువ ధర్మజుఁ డార్యులఁ గూర్చి యుంపె న
వ్వినుకఁ దదాగత ద్విజులు వేడుకతో సహదేవుఁ గాంచుచున్. 13

మ. ధరణీచక్ర కటీర నిర్ఝర ఝరీ ధాటీ సుహృద్బాహువ
ల్లరి హేమాంబుజ నిర్మలాంకముఖి తలాబర్హీ బర్హావళీ
దరహాసాలక చంద్రఖండ నవగంధ ఖ్యాజితాలాపయా
తరళాక్షీ తిలకంబు నీకుఁ దగు నాధాత్రీ మహేంద్రాగ్రణీ! 14

సీ. వెలఁది కెల్దమ్మి క్రొవ్విరుల కెందమ్ముల
 పంక్తి మధ్యమునఁ గూర్పంగ మఱచె
లోలాక్షి చూపుల వాలుఁగ కల్వల పాళి
 పంక్తి మధ్యమునఁ గూర్పంగ మఱచె
లలన వేనలి తేఁటులను గండు తేఁటుల
 పంక్తి మధ్యమునఁ గూర్పంగ మఱచె
చెలి బాహు బిసవల్లికల బిసాంకురముల
 పంక్తి మధ్యమునఁ గూర్పంగ మఱచె
గీ. నవి తలంచిరె పద్మపత్రాంతరముల
 హంసపాదంబులన గూర్చి యజ్ఞభవుఁడు
 తఱుచుగా మఱి తప్పులు దలఁచిచూడ
 తేము జిష్ణుపనైనను తేకయున్నె! 15

మ. కలకంఠీమకరాంక! యెన్నఁదరమే! కన్యాశిరోరత్నముం
బొలుచున్ బంధురహాస సాధరముఖంబుం జంద్రబింబాన్వితం
దెలుపు న్నిర్మల హేమపుష్పరుచులన్ దీప్రస్థితఖ్యాతి గామునన్
నిలుపుం గుంతల కంధరాక్షి మహిమాత నీలాభ తిలాగతిన్. 16

సీ. పడగలు తడఁబడఁ దాఁడరు భోగులఁ గెల్చి
 సురుమాయి జల్లుల సొబగు గాంచె
సుద్ధంఢ గతి నిల్చు సత్పలంబుల గెల్చి
 యుత సమద్వ జత్రుల సందుకా నిండె
బాణాసంపద చూపు తూణీరములు గెల్చి
 బిరుదు కాహళుల విస్ఫురణ వెండె

గంధాళి తఱటంబులై గలంతురు గుత్తుల జెల్వ
ఘనవాద్య కుంభ లాంఛనము గాంచెఁ
సీ. దిరిదిరి దళమెత్తు పొంకచాదెల వాసించు
విజయము మంగళ శంఖాంక విఖ్యాతిఁ గాంచె
నబలవేనలి సతి జంఘులతీవ చూడఁ
కలికి చనుదోయి బొలనాగ కంధరమును. 17

కం. (+) భూచర ఖేచర చక్రము
లా చేడియ జఘన ఘన కుచాద్రులఁ బొగడునే
భూచర ఖేచర చక్రము
లా చేడియ జఘన ఘన కుచాద్రులఁ బొగడునే 18

(+) ఈ పద్యమునకుఁ బ్రతిపదార్థము మూలప్రతిలోఁ బ్రత్యేకింపఁబడిన పుటలోఁ గ్రిందిరీతి వ్రాయఁబడియున్నది.

టీక:- భూ= భూమియందు, చర= సంచరించెడి, చక్రములు= బండి గాండ్లున్న, ఖే= ఆకాశమునందు, చర= సంచరించెడి, చక్రములు= చక్రవాకపక్షులున్న, ఆచేడియ= ఆ స్త్రీయొక్క, జఘన= పిరుదుల నున్న, ఘన= గొప్పవైనటువంటి, కుచాద్రుల= కొండలవంటి చన్నులను, పొగడునే= స్తోత్రము చేయును, భూచర= భూమియందు సంచరించెడి మానవులయొక్క, చక్రములు= సమూహములున్న, ఖేచర= ఆకాశమునందు సంచరించెడి దేవతలయొక్క, చక్రములు=

సమూహములు, ఆచేడియ జఘన ఘన కుచాద్రులఁ బొగడునే= ఆ స్త్రీయొక్క పిరుదుల చన్నుల పొగడును.

అనఁగా పిరుదులకు బండి గాండ్లకున్న కుచములకు చక్రవాకములకున్న ఉపమానోపమేయ ధర్మము గనుక తమకంటె అతిశయమైనందున బండి గాండ్లు పిరుదుల-నున్న చక్రవాకపక్షులు చన్నుల నున్న పొగడెననుట. మానవులు భూసంచారులైనందున జఘన విశాలమున్న దేవతలు ఆకాశసంచారులైనందున చనుకొండల ఔన్న-త్యమున్న తెలిసి పొగడిరనుట.

సీ. ఘనకలాపాకృతిఁ గనుపట్టు కచబంధ
మంధకారము నొర్చు టరుదు గాదు
కమలబాంధవు రీతి నమరిన కనుదోయి
మరులఁ గల్వల గెల్చు టరుదు గాదు
సలలిత రాగ భాషణమైన కంఠంబు
పరభృతంబుఁ గలంచు టరుదు గాదు
పటువజ్ర కఠినమై పరగెడు కుచపాళి
గిరిరాజు నిర్జించు టరుదు గాదు
గీ. చక్రరూపంబు దాల్చిన జఘనతటము
లంబరమణి ప్రదీప్తి మాకా టరుదు గాదు
పల్లవచ్ఛాయ గల యింతి పదయుగంబు
పరమహంస గతులఁ గాంచు టరుదు గాదు. 19

సీ. అలరు తేఁటిగుఱుఁ గొప్పుల సందగాని యుండి
పరతెత్తె నరఁటికంబముల చాలు
భుజగజాలావళి పూఁదేనెపై నిల్చె
శిఖలాగ్నిఁ జాఱఁబాఱె శిరజములు
హారావళిఁ దాఁకెను వలమురి తెలిసంకు
నమ్రత్వమొందెఁ గందర్పు ధనువు
ద్విజరాజభావంబుఁ దెప్పెఁ గల్వలఱేఁడు
శరములు విడిచె నజ్జలధరములు

గీ. 1 తరుణిపదపద్మములకుఁ గెందళుకు తొడల
2 కలఁతి నూఁగారునకు మంజుహాస్యమునకు
4 మోముఁ దమ్మికిఁ గచభరంబునకు నొడి
3. కంఠతలకు బాహులవికాసములకు 20

వ అని యిట్లాభాసమతి సతీమణీమనోజ్ఞాకారశోభాంకముల
వినుతుల సేయుఁ బ్రమోదమానసముతో నించుక ప్రపంచేనిమా
దసు మోహించి తలంపుచుండు నటు మిగుదం జండకోదండని
స్వనముల గర్జిల శంబరారి శరవర్షంబుల విజృంభించఁగనే 21

సీ. సుదతి సౌందర్యంబు చూడ నానందించి
యేమియుఁ జూడంగ నేవగించు
సతిపతి యున్నిపలుకు లాలింపఁ గాంక్షించి
యేమియు నాలుఁప నేవగించు
నబ్జాక్షి ముఖగంధ మానంగ భావించి
యేమియు నానంగ నేవగించు

హరిమధ్య తనులత నంట నుద్యోగించి
యేమియు నంటంగ నేవగించు

గీ. రాజబింబాస్య మధురాధరప్రవాళ
కుసుమరసపూరములు చవిఁ గ్రోలఁ దలఁచి
యేమియును జవిఁ గ్రోలంగ నేవగించు
విరహభరమునఁ బొరలు నుర్వీవిభుండు. 22

ఉ. కుత్తుల చూచుఁ జూచి సతి గుబ్బల నెంచు మనోజ్ఞ చిల్లరా-
హత్రిని జూచుఁ జూచి జలజానన పల్లల నెంచుఁ దేఁటి బ
ల్గాత్రము జూచుఁ జూచి మృగలోచన వేనలి నెంచుఁ గాని యా
హత్రిన వారవేదనల నన్నము నెన్న వెదుంగఁ దేమియునే. 23.

వ. తదనంతరంబ శంబరవైరి శరవిదళిత హృదంతరా-
విందుండై మందానిలాదుల నుద్దేశించి. 24

ద్వి. నవనీలఫణివేణి నాంతరాత్మ నున్నది
కదిసి వేఁగరాకు గంధవాహ!
చంద్రాస్య నామానసమున రంజిలుచుండు
జగతింప నెనయకు జలరుహాంబ!
సొంకవొదవ నా స్వాంతంబుఁ దరలదు
వికటమాడఁగఁ బోకు శుకవతంస!
హేమపుత్త్రికి నా యెదఁ బాయకున్నది
జంకింపవలదు పుష్పంధయుండ!

గీ. ఎసుచుఁ గృతకాద్రి మణికందరాంతరముల
రత్న సౌధాగ్రముల గృహారామములను
కమల కాసార పులిన భాగముల దినము
లుత్తరించును మనుజనాథాత్మజుండు. 25

ఉ. భూరమణాగ్రగణ్యుఁ డతిపూర్ణమనః ప్రమదంబుతోడ శృం
గారవతీవతంసమును నైకాను కౌశలచేఁ దలంపఁడా
హారము కమ్మదావి నలరారిన గొజ్జఁగి వాలు నింపునే
హారము రమ్యమైన మణిహారము కేళివనీవిహారమునే. 26

ఉ. ఆరు మెఱుంగు చూడ నలరారు సుధాకరు రేఖ గ్రోలఁగాఁ
గోరుఁ గుచాద్రిసీమ నిడఁ గోరు మనోరమణుండు వేడ్కతో
మారు శరాసనార్తి బలమాఱు దపింపఁగ నోర్వలేక యుం
భోరుహగంధి చెంగటికి బోరున వచ్చినయట్టు లుండఁగనే. 27

సీ. అలివేణి వదనచంద్రామృతంబునఁ గాని
కడచునే! ఘోరాంధకారభరము
చపలాక్షి తావియూరుపుఁ దెమ్మెరలఁ గాక
తీరునే! పరితాపగౌరవంబు
బాలవక్షోజ కుంభంబు లబ్బినఁ గాక
యొలవిడునె! యాదఁ జింతాంబురాశి
తరుణీ వాతెఱ సుధాధార లానినఁ గాక
విరియునే! విరహాగ్ని విలసనంబు.

లసుచు నేకాంత కనక సౌధాంతరమున
ససురు సురటుంచు నతిసముల్లసిత నిశిత
కుసుమశర శరశిఖి శిఖాకులిత కలిత
మానమానసుఁడై యుండె మహీవిభుండు. 28

౫౦ ఇటు లావరవిరహానల
చటులార్చులఁ గరఁగి మేను శశధర బింబం
బిటులాగున నిగనిగయును
పటులావణ్యమున ధరణిపతి సుత మణికిన్. 29

వ. తదనంతరంబ. 30

సీ. కనకఘంటా ఘణాంఘణ మహారవ బంధు-
రములైన మదసింధురములతోడఁ
బటుతర ప్రబల ఖురంపా కంధవహా బాంధ
వములైన జవన సైంధవములతోడ
శాతకుంభాదభ్ర కేతు విభూషితాం
గములైన మణి శతాంగముల తోడ
యుద్ధ సన్నాహ మదోద్ధత వైభవో
ద్భటులగు వరవీరభటుల తోడ

గీ. ఘనఘనాఘన గర్జాప్రకాశ పటహ
శంఖ భేరీ మృదంగ ఘోషములతోడఁ
గలశభవ సంభవ ద్రోణ కర్ణ భీష్మ
ధార్తరాష్ట్రులు వచ్చి రుద్దండగతిని. 31

క. వచ్చినటువంటి గీర్వాణ వాహినీ కు-
మారముఖ్యుల సంతుష్టమానసులగ
దత్తదుందుభి తాళ పటహ మత్యంత వినయ
సంభ్రమ సస్ఫూర్తి శాఖిల్ల సంఘటించి 32

మ. వెడలెం బెండ్లికిఁ బాండవాగ్రజుఁడు శ్రీవింబూర్ణ మార్తాండ చిత్రో
జ్జ్వల ఛత్రాంబురుహంబు రంజిలఁగ భేషస్త్రాణాదు ర్వ్యధనా
దులతోఁ బద్మభవాండ కోటరము సందులబ్బర గంభీర నా
నాళ భేరీ పటహాది భూరి శుభ తూర్యధ్వానముల్ ఘూర్ణిలన్. 33.

వ. ఇట్లు వెడలి మందప్రయాణంబుల ద్వారకానగర సమీపంబునకుం
జని చని 34

మ. మకరాంకాకృతులైనవారు గనిరా మందాద్రి సంధాన గా
ఢ కిణాఘాటిత కుంభ శుంభదిభరాడ్ఘూంకార ఘూత్కారవా
ఙ్ముఖ కనద్ఘూర్ణ కుళీ కుళీరకులరాడుల్లోల కల్లోల జా
ల కణాకల్ప శుభాతిభాగరుణతలాసారథిన వారధిన్. 35

పై పద్యమునకు టీక మూలప్రతియందే ప్రత్యేకింపఁబడిన
పుటయందుఁ గ్రింది రీతి వ్రాయఁబడియున్నది.

టీ. మకరాంకాకృతులైనవారు అనగా మన్మథాకారులైనటువంటి
ఆధర్మరాజాదులు ప్రసిద్ధమైన మందరపర్వతము యొక్క సంఘటనము వల్ల
నైనటువంటి దృఢమైన కోయుల చేతను పొందబడినటువంటి - ఇక్కడ
ఆఘాకనమనగా పరిప్రాప్తి. ఇందు కుదాహరణము మార్కండ్ర నలోపాఖ్యా-

నము ౧ ఆశ్వాసము ౧౪ పద్యమునందు విలిఖ పలాశ దండాఘాకనము
వాడ॥ కుంభస్థలముల చేతను ప్రకాశించుచున్న. ఇభరాట్ = అనగా
శ్రేష్ఠమైన ఏరు ఏనుగుల యొక్క అతిశయమైన ఘూత్కారము అనగా
తుండమువల్ల పుట్టే ఉఛ్వాసమునకు అనుకరణము. దాని సంబంధ
మైన పాటువు చేతను మిక్కుత లెంగర కొట్టబడిన. కుళీ కుళీర
కులరాట్ అనగా గొప్పవైన స్త్రీపురుష కుళీరములు అనగా ఎండ్ర
కాయలు గలిగినటువంటి మహాతరంగ సంఘములయొక్క, కణా-
కల్ప శుభాతిభాక్ అనగా జలబిందువులనే అలంకార శోభను పొందు
చున్నటువంటి. అరుణతలాసారథిన అనగా అనూరుడే వినాసయుక్త
సారథిగాగల సూర్యుడు గలిగినటువంటి. వారధిన్ = సముద్రమును
కనిరి = చూచిరి.

మ. అనుదువంశాబ్ధి సుధాకరుం డపుడు ధౌమ్యప్రేమవాక్యంబులన్
మదిరంజిల్లఁగఁ దత్రమంబు వినిపింపం బెంపు రెట్టింపఁగా
నెదురేతెంచి మహారథాశ్వభట మత్తేభేంద్ర విస్ఫూర్తితోఁ
గదలం జొచ్చెను వేడ్కఁ దోడుకొని పోఁగాఁ బాండవుం జెంగటన్. 36.

చం. అతిమదమొప్పు ధర్మతనయాదులు చూచిరి కేకి కోకిలచ్ఛ
ప్రతతి వతంస హంస మదబంభర డింభ రథాంగ సారస ముం
దిత బహుగంధ బంధుర పటీర తటీరమణీయ గోపికా
ధృత మణిదీపికా నికర తేజము రైవతకాద్రి రాజమున్. 37

సీ. ఘనసార ఘనసార కదళీ పరాగంబు
లసమాన లసమాన కుసుమ లతలు

మదనాగ మదనాగ మంజు కుంజంబులు
సారంగ సారంగ సంభ్రమములు
శశికాంత శశికాంత విశద సానుచయంబు
కాంచన కాంచన క్రముక తరులు
శృంగార శృంగార చిత్రంబు ధరవోళి
హరితాళ హరితాళ హరితరుచులు
ఆ. బహువిధారాళ ధారాళ తుహిన రుచులు
వినుత కలధౌత కలధౌత కనక తతులు
కలిత మణికూట మణికూట కందరములు
గుంభితానంద మలరఁ గన్గొనుచు నరిగె. 38

మ. దిశిరాజాంత నృపాలశేఖరు లమందభ్రాంత మార్గార్ధిఁ ద
జ్జగతీభృత్తటక స్ఫుటస్ఫుట దుడుంబ స్ఫంబ తాళీ ధగ
ద్ధగితాంభోరుహ రాగరత్న ఫలకోద్యద్వారక ద్వారకా
నగరీపాంత లతాంతకాంత వన సంతానాంతరాళంబునన్ 39

కం. అంతకుమున్న సుదంతా
కాంతుని సౌవర్ణపత్రికల వైభవముల
కుంతలపంక్తికిఁ గనకల
తాంతావళి విలసనముల నాపాదింపన్. 40

॥ కవిరాజవిరాజిత వృత్తము ॥

సురుచిర మౌక్తిక హారలతావళి శోభిత కంఠ విలాసము తోన్
గురుమణి కీలిత కంకణ భూషిత కోమల బాహువిశేషము తోన్

తురగమునం దమికింపుచు వచ్చె వధూజనులున్నత్పవతిలలతోన్
వరమహిమంజి నృపాలసుతుం డిరుమంక మహోత్సవముల్ గొలువన్ 41

శా. పన్నీటం బదనిచ్చి కస్తురి మణాలబ్బాగైన నైవేద్యమిచ్చెఁ
జెన్నారంగ నలంది బంధురతర శ్రీవాసనా తిలకున్
వెన్నాడుం జెను దెట్లనంగఁ దరుణుల్ వీక్షావళుల ప్రస్ఫుటగా
సన్నాహంబున నేగుదెంచె మగధక్ష్మానాథుఁ డత్యున్నతిన్. 42

సీ. ముదురు వెన్నెల కాంతు ముత్యాల చౌకట్లు
మెఱుఁగు చెక్కుల తోడ మేలమాడ
పైఠాణి యుఱుచట్టపై నిగ్గు చిప్పిలు
జవ్వాది వాసన నివ్వటిల్ల
మేలైన హురుమంజి మిన్నాల కుళ్లాయి
చాకచక్యంబులు సందడింపఁ
గతిమీఱఁద జిల్గు చెంగావిపైఁ జెకీలన
పచ్చలపిడి వంకి మెచ్చు గులుక
తే. రాజవదనలు వింజామరములు వీవ
సుభగము ముక్తాతపత్రంబు లొత్తుపు మీఱ
శంఖభేరీ మృదంగ ఘోషములు చెలఁగ
వచ్చెఁ గర్ణాట ధారుణీ వల్లభుండు. 43

వ. మఱియును గుంతల ఘూర్జర కాశ్మీర కాంభోజ గాంధార
సింధు యుగంధరాది వసుంధరాధిప ధురంధరు లందఱును తరుణ
తరణి బింబ కేతన కోటి సంఘటిత మణి గవాక్షాంబు ధరగ్గమాయ.

మాన గగన దిక్పులంబులై గంధ సింధుర సైంధవ స్యందన భట-
సందోహంబుల వింధ్య గిరి మందర కందరంబులం బ్రతిశబ్దంబు-
లీనఁ బుంఖానుపుంఖ శంఖ భేరీ మృదంగ ఘోషణంబులు
ఘూర్ణిల్ల సప్త పాథోనిధానంబులు వెల్లివిరిసిన చందంబున
నరుగుదెంచు నప్పుడు పొంగు న~~ధృ~~ష్టద్యుమ్నుని యనుమతంబున
మంత్రులు విధియింప నిఖిల రాజలోకంబును తత్ర దర్శనీయ నిర్మల
భర్మ హర్మ్య ప్రదేశంబుల విడిసి రట్టి యవసరంబున. 44

సీ. తత శంఖ భేరీ మృదంగ ఘోషంబులు
వేణు వీణానాద విలసనములు
బాలికామణి లాస్య కోలాహలంబులు
వంది బృంద స్తోత్ర వైభవములు
మధుర బింబాధరా మంజు గానంబులు
ఘన విప్ర శుభవాక్య గౌరవములు
గత సమాగత వధూ కటక ఝుళఝుళ
ఉరు వేత్రహస్త హాహారవములు

తే. నఖిల దిగ్దేశ సమధికాంక్షాగత నృపతి
భద్ర గజ వాజి రథ వీర భట వరేణ్య
కలకలము లాకసము మెయిగి నిండి కడలుకొనఁగ
భోరు కలగంగఁ దాఁటె నప్పురవరంబు. 45

కం. అంతట సంతోషంబున
నంతఃపుర సరసిజాక్షు లవలోకింపన్

వింతలుగా భానుమతీ
కాంతం గైసేయఁ దలఁచి గౌరవ మెసఁగన్. 46

కం. నవరత్న ఖచితంబై
నవకంబగు చవికలోన నాళీకముఖుల్
నవమణి పీఠముపై నిడి
నవలాఁ గూర్చుండ నిడిరి నగుమొగములతోన్. 47

పలుమెఱుఁగుల్ తళుకొత్తఁగఁ బాటలు పాడుచు దోయి వచ్చి క్రొ-
న్నెలవంత నవ్వు నెన్నుదుట నీరజగంధులు శోభనాక్షతం-
బులు ఘటియించి మోదమునఁ బ్రాజ్ఞ శశాంకముఖీలలామకున్
నలుగులు వెట్టి రాత్రమృగనాభి సముజ్జ్వల కుంకుమంబునన్. 48

శా. క్రొవ్వారుం జనుదోయి వ్రేఁగునకుఁగా నోరంత కాసంతయున్
జవ్వాడంగ నలంది యొయ్యారపు వలపుల్ చాలంగఁ దంబింపఁగాఁ
బువ్వుల్ మీఱుచుఁ జెన్నెరుల్ నఖములం బొల్పారఁగా దువ్వుచున్
జవ్వాదిం దలయంటె నాకసరసీ జాతాక్షి చంద్రాస్యకున్. 49

కం. గంధేభయాన యొకర్తె
గంధామలకంబు వెట్టెఁ గాంతకు మదపు
ష్పంధయ నవకంధరసమ
బంధురరుచి కల్గు కురులు భాసిల్లంగన్. 50

శా. కన్నెల్ కొందఱు పైఁడి బిందియలు వేగం దెచ్చి యాసింపఁగాఁ
జెన్నారంగఁ బసిండి గిండ్ల నాకభామాసేవనాన బెఁగాఱ్పఁగాఁ
బున్నాగోజ్జ్వల నాభి వెల్వడి రుచుల్ పొంగారఁగా నిక్కుచున్
బన్నెటుం జలకంబు లొప్పె నాకశంపాగాత్రి పాషాళ్ళకిన్. 51

సీ. సంజ పెదచల్లు చెంగావి సాలువులను
మత్తగజగామినులు తడియొత్తిరపుడు
చాలఁ జూపట్టె నా పూర్ణచంద్రవదన
జాజు చేసిన జాలువా సరిగె రీతి 52

ఉ. పూవిసఖీజనుల్ కుసుమపూజిత పావడ గీలుకొల్ప యుం
పైన మిటారి బిల్వుడుఁదునందు గదించిన జిల్గుచల్వ శా
లా వెలిఁ మించు చెంగలువలంగల పుప్పొడి యప్పుకొన్న జా
బూనద సైకతంబుపయి పున్నమ వెన్నెల కాయుకై వడిన్. 53.

ఉ. కాంత యొకర్తు మేల్సరఁటి నాత్పులచేఁ దడియొత్త్రె మెంట్రుకల్
దంతపు దువ్వెన న్ననుపు దారాలఁ దువ్వుచు సందుసందులన్
దంతుర మౌక్తికప్రకరదామపరంపర గీలుకొల్పుచున్
బంతులుమీఱ నల్లెఁ దెగబారెడు కొల్లరఁ బద్మగంధికిన్. 54

చం. చిలుకలకొల్కి క్రొందఱుకు సిబ్బెపుఁ గుత్తుక గుబ్బదోయిపై
ములుకు జెబచ్చ చేసె నాకమానవతీమణి నేర్పునందగన్
జ్జ్వలగరిమంబు తాఁ దమకు వైరము చెల్లదటంచు నెంచి యా

మలయనగేంద్రశృంగములు మ్రొక్కుచు వానిని కలంపెనో యనన్. 55

సీ. ఒకపరాన్వర నాభి యొసఁగఁ జెంగలువయు
గీలించె ఘనవేణి కీలుజడను
ఒక కంబుకంఠి మౌక్తిక హారవల్లరుల్
కుదురుకొల్పె వధూటి కుచములందు
నాక మృగాయతనేత్ర యొకరపుఁ గస్తూరి
బొట్టు దీర్చెను పువ్వుఁబోఁడి నుదుట
నాకరత్న సానుపయోధర మణిభూష
లల్లరించె వెలఁది యంగకముల

గీ. నాకమానవవరరుచిజనప్రకటితాంగి
మకరికాపత్రములు వ్రాసె మహితకౌశ
లమున శరదిందుఖండతిలాధురీణ
ధవళతారాశాతమృదుగండఫలకములను 56

మ: మది రాత్రీ! కను గాంటివే! రహితసామ్యంబై విరాజిల్లు నీ
వదనాంభోజము సాటి వచ్చునని విశ్వంబెల్ల తెల్పుచునే
ఇది నారాయణుని చూపుకెతతి పారికాక వేత్రావతంసంబు కం
టైదుటం బట్టె మెఱుంగుటద్దమొక రాత్రీశాస్య వేమోదంబునన్ 57

ఉ. అంతట భానుబింబ మపరాద్రికిఁ జేరిన సాంధ్యరాగసం
క్రాంత వసుంధరాతలము రంజిలుచుండెఁ గనుంగొనంగ న
భ్యంతర వేరు కర్ణిక సుధాబ్ధి మరందరసంబు నిర్మల
స్వాంతదళంబులం గలిగి యంబితరత్న సరోజమో యనన్. 58

మ. చలమొప్పన్ మరుఫాదుశాహు జగముల్ సాధింప దండెత్తి మ
త్తిలి బ్రహ్మాండపుఁ జెంపదళుఁ బురుసాధేశాళి నెత్తింప నం
దలింకు స్త్రాచల పూర్వశైల శిఖర స్తంభాగ్ర భాగంబులం
గల మాణిక్యపు బిళ్లలోయనఁగ దనెం జందాపుష్పకంబాకృతుల్ 59

వ. అంతన్నవసరంబునఁ బ్రభంజన పుంజ విఘూర్ణమాన నాగ్ధ-
దీర్ఘ కల్లోల జాల ఘుమఘుమారావ పాటవ ఘాటోప పాటన
ప్రకటభేరీ పటహ శంఖ భేరీ మృదంగాది వాద్యఘోషంబులు
చెలంగఁ దదీయ శుభవైభవాలోకనార్థం బరుగుదెంచిన
కాంచన గర్భాండ భాండ ప్రకాండంబుల నుండి నఖండ బ్రహ్మాండ
మండల చంద్రబింబంబుల కైవడి నంబరంబునందు ధగద్ధగాయ-
మాన కనక ముక్తాతపత్రంబులు దేజరిల్ల సకల జన నిర్గళ
కలశపాథోనిధానంబుల విధాన నివ్వటిల్లు పుష్పవేదిరల
మడుపునం బుడమి ఱేఁడులకుఁ బడంతు లడు వింజామరంబులు
రంజిల్ల ఘుంఘుమంజీర నాదంబులగు పాదంబుల నవరత్నోద్ఘం
బులుగ విజృంభింప నమంధ్య వింధ్యగిరి గంధమాదన హేమ-
కూట హిమవన్నిషధ పారియాత్రక మాల్యవంతంబుల వంతం-
బులుగాను భద్రదంతావళంబులపై నిలువ నెత్తిన జాతరూప
విద్యోతమాన నూతన కేతన చంచలత్పటచ్ఛటాంచలంబులు
దశదిశా వారణ నంగనలం బరికావనోత్సవంబులం గనుం-
గొన రంగుంబున రమ్మని పిలుచు విధంబునఁ జెలుపఁ
దత్సమయంబున సమాగత శతముఖ ప్రముఖ లేఖ సంఘాత
శాతకుంభ స్తంభ గుంభిత నానారత్న విమాన పంక్తుల

నధిష్ఠించు చందమున నమంద స్యందన సందోహ ధ్వానంబులు
చెలంగ బహువిధ శృంగార తరంగితాంగియగు పురలక్ష్మి
రాజమార్గంబు లనియెడు తన హస్తాంభోజంబులచేత నిచ్చు
నారతులనంగ నెడనెడ దేదీప్యమాన మాణిక్య దీపకళికలకు
రంబులు దేజరిల్లఁ బట్టణ ప్రాంగణంబునఁ గాయమాన శతాంగ-
నాంబులు మారుత హోయమాలికాకారంబులు గాఁ బన్నిన తోరా
బాణంబులు బహువిధ ధ్వనులతో గగనంబునకు నిగిడి మగుడ
తఱిని బృందారకులు గురియు మందార పుష్పవృష్టి చందంబున
గమప్రతిష్ఠ చిత్రసేనాది గంధర్వ గానంబులును మాండిభద్రాది
యుక్త్య సముత్తాల తాలమానంబులును రంభాది చంద్రబింబా-
ననా లాస్యంబులును నాకెయు మెయి నభిరామంబై ప్రవర్తిల్ల
సనక సనందన సనత్కుమారాది బ్రహ్మర్షి పరివృతుండును
భారతీ విభాసిత మరాళ వాహనుండునునై చతుర్ముఖుండును
ప్రమథగణ పరివృతుండును పార్వతీ విరాజిత గోరాజ వాహనుం-
డునునై ఖండేందు శేఖరుండును దిక్పాలక సమేతుండును బులో-
మజా వధూలలామ శోభిత ధవళాశ్వరాజ వాహనుండునునై యాఖం-
డలుండును తదనుమతానుసారంబున నడుమ యదువృష్టి
భోజాంధక బాంధవ సహితుండును రేవతీ సహారూఢ మహా-
రథుండునునై బలభద్రుండు పార్శ్వభాగంబున నేగుదేర నర్జున
ప్రద్యుమ్న గద సాంబాదులు భంగా పార్శ్వంబుల నేఁగుదేర షోడశ
సహస్ర కన్యకామణులు గొలువ రుక్మిణీ రమణీ మణీ ప్రము-
ఖాష్ట మహిషీ విభూషిత రత్న కందళ స్యందనుండై దేవకీ నంద-

నుండు ధర్మనందనాదుల నెదుర్కొని యరుంధత్యాది పుణ్య-పురంధ్రీరత్నంబు లరుగదల లక్ష్మీకల్యాణంబులు పాడ సహ-దేవు నైరావతారూఢునింగాఁ జేసి తానొఁడిరా నంత నంతః పురస్త్రీజనంబులు నీరాజనంబు లొసంగ నానందంబున నిజ మందిరంబు ప్రవేశించె. 60

సీ. పండువెన్నెలకాంతు పటికంపుటరుగుపైఁ
బవడంపు బోదె కంబములు దనర
దట్టంపు జీవదంతంబు దంతెల మీఁద
బలితంపు కెంపురాపలుకు లమర

పాఠాంతరము:- (దట్టంపు జీవదంతె(గ్రు)ల మీఁద బలితంపు
కెంపురాపలకల క్రేపు లమర)

మరకతాల గోడ వెంబడి పచ్చఱాకట్టు
బవిరిటాకుల వింత బాగు మీఱ
జాతినీలముల కవాట పాళికలపై
బంగారు కొంకికల పసిమి దేర

గీ. [1]చకచకలు చల్లు నను బురుసా మెఱుంగు
కుచ్చులకుఁ జెంత ముత్యాల కుచ్చు తెనసి
మెఱయు సమకట్టి జల్లుల మేలుకట్లు
జతలు రంజిల్లు తన పెండ్లి చవికె లోన 61

[1] పాఠాం:- రంగుమించిన బురుసా మెఱుంగు పట్టు.

ఉ. ఆసరసీరుహాక్షుఁడు సుధాంశువతంస చతుర్ముఖాదులన్
భూసుత రాజబంధు జనపుంగవ సంఘము తత్రదర్శర
త్నాసన పంక్తి నుంచి ముదిపోర్ష మిగుర్పఁగఁ దాను దత్ప్రభా
భాసుర భవ్యపీఠమున నందు నుండఁగనే. 62

గీ. ధౌమ్యుఁ డప్పు డబ్జనాభుని దండ కరిగి
శుభముహూర్తంబు గదిసె విశుద్ధచరిత
యనుచు విన్నప మొనరించి యమ్మహాను
భావు ననుమతి నాయెఱ్ఱ పలికె నంత. 63

ఉ. మానిత భేరికా పటహ మర్దల దుందుభి శంఖ వేణు వీ
ణా నినదంబు దిక్కులఁ ఘనంబుగఁ బిక్కటిలంగఁ బుణ్యకాం
తా నివహంబు గూడి ప్రముదంబునఁ బాటలు పాడ మంగళ
స్నానము చేసె నా నృపతిచంద్రుఁడు గంధయుతోదకంబులన్. 64

చం. చలువలు గట్టి ముత్తెముల చక్కని మేలు కుళాయి పూని పైఁ
గలప మలంది సన్నముగఁ గస్తురి నామము దిద్ది పేరము
గళమునఁ జిలుకొల్పు మణికంకణముల్ ధరియించి పొంకమై
చెలఁగె నరేంద్రనందనుఁడు చిత్రజసన్నిభ శోభనాకృతిన్. 65

చం. ఘనతర రత్నదీపకళికా శతమాన మనోహరంబులై
తనర నివాళి పళ్లెరము తామరసాక్షు లొసంగ వేడ్కతో

ననుపమరూప నిర్జిత సుధాకరుఁడౌ సహదేవుఁడంతటన్
వనరుహనాభు సాసతిని వచ్చెను పెండ్లియరుంగు మీఁదికిన్. 66

సీ. కప్పూరపుంబూల దాలు కలికి నిద్దపుఁ జెక్కు
తళుకుటద్దములపైఁ దాండవింప
రత్నంపుఁ జేరులు రవళింపు వలఁగుబ్బ
పాలిండ్ల కుంకుమ పసిమి గుల్క
జిగి మల్లె మొగ్గల చికిలి పొఁగెంపురా
సందిదండల దండఁ జౌకళింప
ముత్యాల మొలనూలు ముదురు చందురు కావి
జిలుఁగు కోకల మీఁదఁ జెలువు మీఱ

ఆ. పచ్చరాల చిఱుగంటల పాదసరము
లడుగు కెందమ్మి రాయుల నడుమ మొఱయ
వనిత సౌందర్యవతి యేచకాను వచ్చి
వెలఁది నిలిచెఁ గళ్యాణ వేది మీఁద. 67

చం. కలిత నితంబ సూత్ర మణికింకిణులు మ్రోయంగ వేఁగ జారుపుచ్
బలితపు ముత్తెయంపుఁ దలఁబ్రాలు మృగాక్షులు గొందు రద్దుతిన్
దళుకు పసిండి పళ్లెములఁ దవ్వి రెసంగఁగ సంభ్రమంబుతోఁ
గులుకుచుఁ గాంచు వచ్చిరాక కొందఱు చందన గంధులంత్యపదమే. 68

సీ. కాహళ భేరి శంఖ మృదంగ మర్దల
ఘుం ఘిత రవములు భూరు కలఁగ

జలజగర్భ వసిష్ఠ సద్ద్విజ స్తోత్రములు వి
స్ఫుట మంగళాష్టకంబులు పఠింప
శారదారుంధతీ సమ పురంధ్రీమణుల్
శుభమైన గానంబు సొరిదిఁ బాడఁ
గమనీయ వంది మాగధ బాలక బృందంబు
జలజాక్షు కైవారములు గణింప

ఆ. చంద్రశేఖరాభరణ యాదవేంద్ర ముఖులు
కదిసి సంతోషభరముతోఁ గనుఁగొనంగ
సతి శిరంబునఁ దలఁబ్రాలు పతియు నించె
పతి శిరంబునఁ దలఁబ్రాలు సతియు నించె 69

చం. అతులిత మానసోత్సవ మహావిభవం బలరారఁ బల్మరుం
బతియును ముత్తెపుం దలఁబ్రాలు విశాలపుచుం డెందమున్
వితత నితంబ కోల్లసిత వేల్లిత సాంద్ర నవీన కాంతరా
బిత విభవంబు గల్గ నిలిపెన్ దృఢకుందలతాంగి తాకృతిన్ 70

ఆ. పరగు వేడుక నాథుని శిరముపైని
మకాక్షికచ్ఛాలు ఇలిసిల్లు ముందహాస
పంక్తి రాయుటఁ బట్టి శంపాలతాంగి
చల్లె మెల్లన ప్రియు సఖీజనము కనఁగ 71

మ. జలజాతాక్షుఁడు దెల్పు థౌమ్యుఁడు మహా తైలేంద్ర జారుంధతీ
జలజాక్షీమణి ముఖ్యులకు నతావళ కరస్పర్శంబు సేయించి యను.

జ్వల హర్షాదయు తలచే నాసఁగె రాజ స్వామి పుత్రుండు మం
గళ సూత్రం బమరంగఁ గట్టెఁ దరుణీ కంఠంబున న్వేడుకన్ 72

చం. తదవసరంబున న్నెఱపి శ్రీమ్యుతు రుకుల వేడ్కఁ బలుకఁగా
ముదమున నందనందనుని ముద్దుమఱంది సతీసమేతుఁడై
మృదుల పలాశ పల్లవ కవిరా పిత లాజ విరాజమాన సం
పాదలు చితాంప తలఁ బలుమారును వేల్చెను గోఘృతాహుతుల్ 73

క. అమిత సుగంధిల మాన ధూమాంకురములు
నడుమఁ జూపట్టి మెఱసె నా నలిన గంధి
నీల నీలాంబుమాలాంతరాళమునను
మెలఁగు సౌదామినీ రేఖ చెలువు మీఱ. 74

ఉ. దీపిత కాంతిపూర సముదీర్ణ మనోహర తలపద్మరా
గోపలపంక్తితో నారచియించునది కావున నార్యమా నికరాగ
రోపల తేజనం బనుచు నుత్పలలోచన లాడఁ జంద్రశే
ఖరపద పల్లవంబులు బు సన్నికట గదియించె విభుండు నవ్వుచున్. 75

సీ. ధారాళ గోఘృత పూర హవిస్స్ఫూర్తిఁ
బెలఁగు పావకునకుఁ బ్రదక్షిణము వచ్చి
దేదీప్యమాన తేజో దభ్ర విభ్రమ
ధ్రువ వసిష్ఠారుంధతులను జూచి
కమలసంభవ భవాఖండలాది సుపర్వ
దంపతులకు ప్రమోదమున మ్రొక్కి

దర్శిత పీఠ కాంతా కల్పితాన్నవ
శాటికా సంబంధ సరణి గాంచి

గీ. ... నిలమేఁ ఘాంగునకు రుక్మిణి గచ్చెత్ర
బానసకును భక్తి యుక్తి సౌఖ్యాంగ మెరసి
తత్ర దాశీర్వచాల యుక్తి దత్త శోభ
సాక్షతములంది దంపతు లరుగుటయును. 76.

ఉ. మానవనాథచంద్రుఁడును మానవతీమణి యొక్కర జేరుచు హో
పానుపుపై వసించి ముఖపద్మము లారగలింగఁ జేసి క
స్త్రీనల నవ్వు నివ్వటిలఁ గోమల పాణి యుగంబు సాచి స
న్మానము గాఁగ విప్రమిథునమ్ముల కిచ్చిరి గంధవీటికల్. 77

ఉ. అంతట భూరి లాటు కరహాట మరాటు వరాట కుంభిని
కాంతలు సందడింపఁగను ఖండధృతిం జదివించి యుల్లస
ద్దంతి ఘటా పటీర మణిదామ సువర్ణమణీ అంబరంబుల
త్యంత ముదంబుతోడ విబుధావళి నివ్వెఱసంది చూడఁగన్. 78

ఉ. ఉర్వికి వింత తోనివి ఘనోదంతములై చెలువైన వినీకం
ధర్వుల దాడ్చి కొంతు రమిత ప్రతిభాతి చయంబులంచు న
పూర్వమటంచు కృష్ణుఁడు మహోద్భుత మతౌకిక రత్న వారముల్
సర్వ గుణాఢ్యుఁడైన నృపచంద్రునికిం జదివించె వేడుకన్. 79.

సీ. మెఱుఁగుఁ జివెలఁతి మెఱుంగు మేనులవారి
దళిరుల సారంపు పాదములవారి
నెమలి తోఁకలఁ దేరు నెఱికురుల్ గలవారి
గలహంసముల గెల్చు గతులవారి
బంతు
పసిఁడి బిందెలవంటి బటువు గుబ్బలవారి
~~[illegible]~~
కలువల రేకు కన్నులవారి
విదియ చందురుఁ బోలు నుదురులఁ గలవారి
తరగల నిరసించు తరులవారి

గీ. చంద్రికల మించు మందహాసములవారి
నిండు వదనల వెయ్యింటి నేరుపఱచి
తన మహింటికి సుతి గంపుఁ బనుల కొసఁగె
నంద నందనుఁ డతులితానందుఁ డగుచు. 80

సీ. రుక్మిణి కొసఁగె బారువతాల కుంకుమ
సత్యభామ కొసంగె సంకుమదము
భద్ర కొసంగె మేల్పన్నీటి చెంబును
మిత్రవింద కొసంగె మృగమదంబు
లలిత గంధద్రవంబులు లక్ష్మణ కొసంగె
తట్టుపునుఁగు సుదంత కొసఁగె
కాలాగరు స్తోమక మొసంగెఁ గాళింది
పచ్చకప్పురము జాంబవతి కొసంగె

గీ. మఱియు రేవతి మొదలైన మానవతులు
నతిమనోహర వస్త్ర సంతతు లొసంగె

రతులితామోద కలిత చిత్రాబ్జములను
భావజాకృతియైన సహదేవునకును. 81

గీ. కలిత కర్పూర తాంబూల గరిమతోడఁ
బసిఁడి పూసిన చెంగావి పచ్చడంబు
జాళువా పళ్లెరములోన సంఘటించి
యల్లునకు మామ చదివించె హర్షమొదవ. 82

సీ. సకలరత్నాంకిత శయ్యాసమూహంబు
కాంచనాంబర పేటికాశతంబు
ధగధగాంచిత హేమ తారపాత్ర కులంబు
ఘనవజ్రఖచిత శృంగార చయము
రమణీయ సప్రహార విభూషణ గణంబు
చందన భూజాత సముదయంబు
మాంజిష్ఠ పటరమ్య మంజుపేటికావళి
నవరత్నమయ వ్యజనవ్రజంబు

గీ. మఱియు సముచిత బహువస్త్ర మండలంబు
వెలఁది నానార కన్యా సముత్కరంబు
కన్యకకు వేడ్క నరణంబుగా నొసంగె
భానుఁడు ప్రతాప నిర్జిత భానుఁ డపుడు. 83

క. అంబుజహిత నిభ శోభిత
డంబరచిత కుంకుమచ్ఛట ద్యోతరజో
జాంబూనద జంబాలక
బింబము పంకేజబంధుబింబము కంటే! 84

వ. అయ్యవసరంబున సముచితకృత్యంబులు దీర్చి యదులోక-
చంద్రుండు చంద్రకాంతోపలవేదికపై సుఖాసీనుండై యుండి
ఖండేందుధర జలజాసన పురందర శతానందాది బృందారక బృం-
దంబుల నమందవచన సుధాధారల నానందంబు నొందించి నిజ-
నివాసంబులకు ననిచి పిదప (సకల) సజల జలధర గంభీర నాదంబులఁ
బిల్చి భీష్మద్రోణ ధర్మజ దుర్యోధన ప్రముఖులకు నిచ్చిన చేని.
చీనాంబరంబులను వరమరకత పురందరమణి కందళ కురువింద
ఖచిత సముచితాభరణంబులు నిచ్చి గ్రుచ్చి కౌఁగిలించుకొని
వీడ్కొలిపిన వారలు నవారిత ప్రమోదంబులు మెఱయు బలదేవుని
శాసనంబున సకలదేవుని భానుమతిని దోడ్కొని పోయి సర్వ-
సన్మానంబులు నడిపించి మెఱసి మందమంద ప్రయాణంబుల
నింద్రప్రస్థ పురంబు చేరం జనునప్పుడు 85

ఉ. కట్టిరి గారుడోపల శుక ప్రకర స్ఫుట తోరణావళుల్
పెట్టిరి సాంద్ర చంద్రరుచి పేశల మౌక్తిక రంగవల్లికల్
చుట్టిరి పైఁడికంబముల శోభిత కాంచన చిత్ర శాటికల్
పట్టణ రాజమార్గముల బౌరజనుల్ వరనాథు పంపునన్. 86

ఉ. ఆసమయంబునం ధవళహర్మ్యకుతేంద్రము మీఁద నెక్కి యము-
ద్ధాపితరాజవీథిఁ బ్రమదంబున వచ్చు నరేంద్రచంద్రికా
హాసలు జూడఁగోరి సముదంచితకాంచన కుంభరాజితా
తాసదనాగ్రసీమల దళంబున జారులు దీరి వేడుకన్. 87

చం. కనిరి నరేంద్రచంద్రుఁ గను కల్వల చెల్వము లుల్లసిల్లఁ జె-
ల్లని శశికాంతమానస తలంబు గరంగి రసోత్కటలక్షితం-
దనరఁగ సిగ్గు వీటఁబడ దంపడు చీఁకటు లాయువుఁ బోఁగా-
ఘనతరమోహితాంబునిధి గాఢ తరంగ కులంబు పొంగఁగన్. 88

గీ. పరిమళము చల్లు చెంగల్వ విరులదండ
కొలుచుడఁ దాల్చు నెఱతేక కేలఁ బూని
వేగఁ బఱతెంచె నొక గంధ నాగగమన
రాజును వరింప వచ్చిన రమణి మెసఁగ 89

ఉ. తారల మోచియున్న మణిధామము మీఁద నటించు చిత్రవి-
స్తార వరధ్వజాంబర వితానము లొకలనుండి యొక్కర్తు పం-
కేరుహగంధి రాజుఁ దిలకించెఁ బయోధరమధ్యవీథిఁ గ్రా-
క్కొరు మెఱుంగు రాజిలిన క్రైవడిఁ జూపఱ కింపు సేయుచున్. 90

గీ. ముత్తియంబులు దోయిట ముంచుకొనుచు
హారములు గూర్చు నెఱతేక యరుగుదెంచెఁ
దరుణి యొక్కర్తె రాజు కందర్పుఁ జూచి
తలఁబ్రాలు నింపంగ వచ్చు కరణి. 91

వ. ఇత్తెఱంగున మెత్తఁబడు చిత్తంబులఁ దత్తఱంబున మాత్రి
కనుంగొను మత్తవేదండగమనల తెలిమొలంబుపాపుల గ్రమ్మ
దెమ్మెన వేయు గన్నులు చెన్నలర నల్లసిల్ల తెల్లమేనుం గుప్పై వెకిఁ
మహామహేంద్రుండన నృపతిచంద్రుండు నిస్తంద్రకాంతిం జెలువు
మిగుల వారకామినీజన నర్తనంబులు చెలంగ నగరు ప్రవేశించు-
టయు ధర్మనందనుం డానందకందళిత హృదయారవిందుండై భీష్మ
ద్రోణ దుర్యోధనాదులఁ దగిన విధంబునం గరిపురంబున కనిచి
సుఖాసీనుండై యుండె ననంతరంబ. 92

సీ. ఘనమైన పలచు చెంగలువ కేదారంబు
వలిపాల నాకవంతు వగఁ జెలంగ
కమలటాకులలోని కత్తపాంచాలికా
నికరంబు చికిలి మేలిమిరాలు మెఱయ
నది గాలకించి మెఱాప నరత్న పంజరాం
తర శారికలు పలుఁ దాళగతుల
కవళికిఁ బురివిచ్చి బవరి ఱాకెఁడు ముద్దు
నెమలి చాందల తారకములఁ గెరలి
గీ. పల్లటీల్లాని కవగాలి మోదపంబు
లారజంబులు పలుఁ గాంచు చవుల
పసిండి చిటాగొన్న మరుసఁ గ్రాంబసీడి తోట
మిసిమి గుమిగూడు ముత్యాలమేడలోన. 93

సీ. ఉపరంజి బంగారు టరజాల వేదుఱి
గ్రాను పచ్చ రవికెల గొనుతుదలఁ
బాంధామరల లోనఁ బాసఁగంగరుభావిన
గుజరాతి రవకెంపు గొలుసుదనరు
బాకదమైన శలాక చెకడంబుల వింత
పగల రాలుంచ లోనవగను దిగువ
ముదురువెన్నెల కాంతు ముత్యాల మొగడాల
మరుపఁగట్టిన నలువంక లమరఁ
గీ. చీనిపని పట్టు పరుపున జికిలి చంద్ర
కాంత తలగడ కుంకుమ పూవు బటువు
లమరి రంజిల మోహనాంబై తనర్చు
పొన్నుమిఁచాదను నృపవతోళి పవ్వళించె 94

సీ. నిగనిగల వెదచల్లు సొగసు చెంగావిపై
జాళువా మొలనూలు జిలుగు కాంతి
గుబ్బ చన్నవలిడఁ గుంకుమరసమంటి
రాశింప ముత్యాల రవికె తొడిగి
తళుకుఁ జెక్కిలి దప్ప దండల చెంత నపరంజి
నిక్కు తళుకుమ మల్లె మొగ్గ వంచి
వీలాల సరము వన్నియ కలుజడ నిండ
పరువంపు విరజాజి సరులు పెనచి
గీ. బుద్ది లోకకాన్ని తెల్పుచు బుజ్జగించి
నలిన గంధులు తమలోన నవ్వు కావుచు.

తరుణీ! చూడవె యతి ప్రభుత్వమునఁ జెన్ని
నాయకుని దండ నిలిపె రాచంద మొదవ. ౯౫

ఉ. కుంభనిభస్తనిం బసిఁడి కోక వెలుంగటు పూని పార్శ్వసం
రంభము మీఱఁ జెంగటికి రాఁబడఁ దియ్యఁగ మల్లెఁ గాచన
స్తంభము మాటు నైకొనుచు సౌరెకు జవ్వని యింపు గుల్కు స
జ్జృంభిత లీల నాడె చను చిత్రపు జంత్రపు బొమ్మ కైవడిన్. ౯౬

ఉ. అత్తఱిఁ జెలువల్లె విభుఁ డల్లన పొన్నను కింత దాఁపుఁ గా,
జిత్రమి సుర్పఁ గ్రాంచెమల చిత్తడి నంట వెఱుంగు గుబ్బ చ
న్గుత్తులపై తిరీశ్వరవికె సూర్పుటియుం గొఁగ రాదు చూడఁగా
మత్తమరాళయాన నిజమానస మల్లు గఱుంగు కైవడిన్. ౯౭

మ. సరసీజాక్షి విభుండు పైట సడలించం జూచ్చెఁ గెంపౌ తెఱన్
వరవక్షోరుహ మర్మముల్ తమిని నానంబూని యొప్పట్టి యా
కరదీపాంకుల పంక్తులుం బతెఁ బయిం గప్పట్టి రాజింపుచున్
సిరు తీను స్వవకంక రాంకిత మణి శ్రేణుల్ విరాజిల్లఁ గన్ ౯౮

సీ. కళలు రంజిలఁ జేసి వెలమిఁ గ్రీడించుచున్
గువలయేశుఁ డటన్న గుఱుతు మెఱయు
మానసంబున కింపుగాను వర్తించుచున్
రాజహంస మటన్న రమణ మెసఁగు
తళుకుఁ గ్రొమ్మించ వంక మెలపించి యలరుచున్
తెలుపు నిధి యటన్న తీరు దనరు

హితవృత్తి తను గంధ లతనంటి పెనఁగుచున్
పుట్టుచాని యటన్న పొంక మలర

తే. రత్నదీపంబు లరుణాంక రంజిలంగ
పరిమళమ్ము చల్లు చెంగల్వపూవు వీఁడ
నెలవేణి ని గాంచె యా నృపతి చంద్రుఁ
డద్భుతానందవార్ధి నాగ్లాండు నప్పుడు. ౯౯.

సీ. కరికుంభ నవ పత్రకోక్తికముల రాలకయున్నె!
రాజసింహ నఖాంకురముల సోక
సుత్పలపత్రంబు లూఁదిపు మీఱఁగ యున్నె!
రాజచంద్రుని కరాగ్రముల పూన
నునుగెంపు బలునాకుల తెనసి రంజిలకున్నె!
రాజకీరము సుధారసము లాన
సంచిత స్వరాదయంబు గులుకక యున్నె!
రహిఁ గూడి రాజమార్తాండుఁ డెనయ

గీ. దాలచూచనన చనుగుబ్బ దోయియందు
ధవళలోచన ఘనకటి స్థలము నందుఁ
బల్లవాధర యధర బింబంబునందు
మోహనాకార ముద్దు నెమ్మోము నందు. ౧౦౦

సీ. క్రీడించు సుజరాతి కెంపురాబవిరటా
కుల సొంపు మించులాఁ గాంత తరవు

రమియించు నిగనిగల గమింపు ముత్యాల దా
కొన్న వెన్నెల పైటc గొంత తడవు.
భాగించు శరము కప్పురము నించిన చంద్ర
కాంతపు దిన్నెలc గొంత తడవు
వర్తించుc బూదేవి వాడక చెంగటు బంతి-
గురివింద పొదరిండ్లc గొంత తడవు
క. కేళి సలుపుచు మదకేర కేకి కోకి-
లాళి లాలిత బాల రసాల సాల
నాగ పున్నాగ నారంగ నారికేళ
కుసుమితారామ వాటులc గొంత తడవు. 101

సీ. నుదురు క్రొన్నెలపైని చెదరు కస్తూరి శేఖ
లలరాc జిట్టిలిన మలయజములు
పెదవులcగల చికురు వడిన పోరంబులు
పంతుగా జారు చేమంతి సరులు
కటుల మాశ్చరిన చెంగావి పావడలు నా
దాండ చొచ్చిన యొట్టు గండపాళి
తమ్మి మొగ్గల చాయc దగు ముద్దు గన్నులc
బాదవిపట్టిన కరాంబురుహములు
గీ. వేడుకలు మీఱ సురతాంత వేళ యందు
నాటిపుగా బువ్వుపాన్పున నాత్తి గిల్ల
నిద్రచెందిరి మలయాద్రి నిలయ పవన
గతుల సూర్పులు విలసిల్ల సతియుc బతియు. 102

కం. అంతట వేళ్లాని కాంతయుc
గాంతుcడు విహితాత్మ భోగ గరిమము మెఱయన్
గాంతురు సతతము లక్ష్మీ
కాంతా కల్యాణ చటుల గీతు గరిమము మెఱయన్. 103

కం. అని వైశంపాయన ముని
ఘనతరముగ భాను కన్య కల్యాణంబున్
వినిపింపcగ విని యుబ్బుచు
జనమేజయుc డలరుచుండె సంతోషమునన్. 104

శా. ఆశారూఢతర ప్రతాప నృపరాజాస్థాన సాహాయ్య పూ
ర్వాశాధీశ్వర భాగ్య గమ్యాధవ తదీయారాధనా కల్ప స
ద్భాగ్యంభద్ఘన కీర్తి కుంభ విలస తార్క్ష్య దాడరామ ప్రతి-
ష్ఠా శాలి ప్రతిభా ధురంధర జయారాటద్య పీనే బంధురా! 105-

కం. అగణిత శమదమ భూషణ
జనదాకార్య ప్రబంధ సర్వంకష వ
స్తగవరి వృద్ధి యుతా ?
ధనధన దేదీప్యమాన దశదిగ్వలయా! 106

స్రగ్విణి.

మానసంభాషణా! మంజు సంభాషణా!
దాన చింతామణీ! ధర్మ శీలాగ్రణీ!
దీన సంరక్షణా! దివ్య సంప్రేక్షణా!
గాన విద్యానిధీ! కంజాత ప్రభానిధీ! (?) 10 6.

గద్య:-

ఇతి శ్రీరామచంద్ర సాంద్ర కృపారస పరిపాకలబ్ధ

. . . . . .